**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : 14 ఫిబ్రవరి, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : రేషన్ కార్డుల మీద పాత పద్ధతుల్లో రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ–పాస్ విధానం వల్ల రేషన్ కార్డు దారులు అనేకమందికి రేషన్ దక్కడం లేదు. అన్ని జిల్లాల్లోనూ ఇంటర్‌నెట్ దొరక్క కొన్ని రోజులు, కరెంటు లేక కొన్నిరోజులు సాంకేతిక సమస్యలతో రేషన్ అందనివారు సుమారు 19లక్షల కుటుంబాలు వున్నాయి. వృద్ధుల వేలిముద్రలు సరిగ్గా స్కాన్ కాకపోవడంతో మరికొందరు రేషన్ పొందలేక పోతున్నారు. వేలిముద్రలు సరిగ్గా నమోదుకానివారికి ఆ గ్రామ విఆర్‌వో ధృవీకరణతో రేషన్ అందించాలి. వాస్తవానికి ఇది ఆచరణలో అమలు జరగడంలేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలకు రేషన్ అందడం లేదు. వీటన్నింటికి తోడు ఇప్పుడుఆన్‌లైన్ చెల్లింపుల ద్వారానే రేషన్ ఇస్తామని కృష్ణా జిల్లా లాంటి చోట్ల నిబంధనలు పెట్టడంతో మరికొందరు రేషన్ పొందలేకున్నారు. దినసరికూలీలు బ్యాంకుల చుట్టూ, రేషన్ షాపుల చుట్టూ తిరిగి నానా అవస్థలు పడ్డా రేషన్ దొరకడంలేదు. ఇది వారికి మరింత ఆర్థిక భారం అయింది. జన్మభూమిలో దరఖాస్తులు చేసుకొన్నవారికి ఇచ్చిన కొత్త రేషన్ కార్డుల్లో అత్యధికభాగం తప్పులు తడకలు వచ్చాయి. కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాకపోవడం లేదా తక్కువ నమోదు కావడం, ఫొటోలు తప్పుగా వుండడం వంటి వాటివల్ల మరికొందరికి రేషన్ నిరాకరించబడుతోంది. వీటన్నిటి వల్ల ప్రజా పంపిణీ దుకాణాల లక్ష్యం నెరవేరడం లేదు.

కనుక వెంటనే ఈ–పాస్ విధానం, ఆన్‌లైన్ చెల్లింపులు, కొత్త రేషన్ కార్డుల్లో ఉన్న తప్పులను సరిదిద్ది అర్హులందరికీ సక్రమంగా రేషన్ అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రేషన్ కార్డుల మీద పాత పద్ధతుల్లోనే రేషన్ అందించే విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నాం.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి